
సాక్షి
పశ్చిమగోదావరి
మంగళవారం । 7 । మే । 2024



తెలంగాణ మద్యం పట్టివేత

నూజివీడు మండలంలోని సుంకొల్లు గ్రామంలో ఎస్‌ఈబీ అధికారులు భారీగా తెలంగాణ మద్యాన్ని పట్టుకున్నారు.

8లో ▸



టీడీపీ, జనసేనకు గుడ్‌బై

సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతున్న కొద్దీ వైఎస్సార్‌సీపీలోకి వలసలు జోరందుకున్నాయి. ఇతర పార్టీల నేతలు భారీగా వచ్చి చేరుతున్నారు.

8లో ▸



చదువుకు చేయూత

ప్రతిభ చూపిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు చేయూత అందిస్తామని స్పృహ ఎడ్యుకేషనల్ ట్రస్టు ప్రతినిధులు తెలిపారు.

8లో ▸

న్యూస్‌రీల్

ప్రశాంతంగా ఐసెట్



భీమవరంలో ఓ కేంద్రం వద్ద విద్యార్థులు

భీమవరం: పట్టణంలోని ఎస్ఆర్‌కేఆర్, శ్రీవిష్ణు, డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలల్లో సోమవారం ఏపీ ఐసెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మూడు కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 800 మందికి గాను 51 మంది గైర్హాజరయ్యారు. ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 150 మందికి 142 మంది, మధ్యాహ్నం 150 మందికి 142 మంది హాజరయ్యారు. శ్రీవిష్ణు కళాశాలలో ఉదయం 100 మందికి 95 మంది, మధ్యాహ్నం 100 మందికి 88 మంది హాజరయ్యారు. డీఎన్నార్ కళాశాలలో ఉదయం 150 మందికి 144 మంది, మధ్యాహ్నం 150 మందికి 138 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షలు ప్రశాంతం జరిగాయి.

కాపులకు మేలు చేసింది సీఎం జగనే



ఉనికెల శ్రీనివాసరావు

పాలకొల్లు అర్బన్: రాష్ట్రంలో తెలగ, బలిజ, కాపు, ఒంటరి కులాలకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఒక్కరే మేలు చేశారని యునైటెడ్ కాపు సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఉనికెల శ్రీనివాసరావు స్పష్టం చేశారు. పాలకొల్లు మండలం పూలపల్లిలో ఆయన సోమవారం వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపులకు మేలు చేసే విధంగా కాపు నేస్తం పథకాన్ని కొనసాగిస్తూ 2024 మేనిఫెస్టోలో సీఎం జగన్ హామీ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని కాపు సామాజిక వర్గీయులంతా సీఎం జగన్‌కి అండగా నిలవాలని కోరారు. సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం కలిగించేలా ఐదేళ్లు పనిచేసిన సీఎం జగన్ ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు.

పసుపు చొక్కాతో నిమ్మల ప్రచారం




పాలకొల్లులో పోస్టల్ బ్యాలెట్ ఓటర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లులోని ఎన్నికల ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వచ్చిన ఉద్యోగులతో పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పచ్చ చొక్కా వేసుకుని వచ్చి మాట్లాడటంపై వైఎస్సార్‌సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ఎంఎంకేఎస్ మున్సిపల్ హైస్కూల్‌లో సోమవారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ఐదు బూత్‌లను ఏర్పాటుచేశారు. ఇక్కడ ఓటింగ్ సరళిని పరిశీలించడానికి పచ్చ చొక్కా వేసుకుని వచ్చిన ఎమ్మెల్యే నిమ్మలపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా ఆయన ప్రవర్తించారని అంటున్నారు.

20 రోజులు.. రూ.1.87 కోట్లు

చిన వెంకన్న హుండీ ఆదాయం లెక్కింపు



ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయ హుండీల ఆదాయాన్ని స్థానిక ప్రమోద కల్యాణ మండపంలో సోమవారం లెక్కించారు. శ్రీవారికి విశేష ఆదాయం సమకూరింది. గత 20 రోజులకు గాను నగదు రూపేణా రూ.1,87,54,150 ఆదాయం లభించినట్టు ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు. కానుకల రూపంలో 241 గ్రాముల బంగారం, 6.410 కేజీల వెండితో పాటు విదేశీ కరెన్సీ యుఎస్ఏ, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్ డాలర్లు 56, ఇంగ్లాండ్ పౌండ్స్ 2, అరబ్ ఎమిరటీస్ థీరమ్స్ 5, సౌదీ అరేబియన్ రియాల్స్ 4, కువైట్ దినార్ 1 లభించాయన్నారు. అలాగే రద్దయిన పాత రూ.2 వేలు, రూ.1,000, రూ.500 నోట్ల ద్వారా రూ.31,500 లభించాయన్నారు. ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వస్థలం ఉండి నియోజకవర్గమైనా.. ఉండేది మాత్రం రాజధానుల్లోనే.. సంక్రాంతి కోడిపందాల సమయంలో హడావుడి తప్ప మిగిలిన రోజుల్లో నియోజకవర్గానికి వచ్చింది అరుదే.. రచ్చబండంటూ.. అందలమెక్కించిన వారిపై నోరుపారేసుకోవడం తప్ప ఎంపీగా తనను గెలిపించిన ప్రజల వైపు కన్నెత్తి చూసింది లేదు.. ఈ ప్రాంత అభివృద్ధికి చేసిందేమీ లేదు.. ఆయనే మాజీ ఎంపీ, టీడీపీ ఉండి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కనుమూరు రఘురామకృష్ణరాజు. ఢిల్లీలో తన బిల్డప్ పాచికలు పారకపోవడంతో ఉండిలో టీడీపీ అభ్యర్థిగా గెలుపు కోసం ఆపసోపాలు పడుతున్నారు.



రఘురామలీలలు

కన్నెత్తి చూడరు.. పట్టించుకోరు

బిల్డప్ బాబాయ్

- అందలమెక్కించిన వారిపైనే తిరగబడే నైజం
- నెరవేరని ఢిల్లీ ఆశలు
- గెలుపు కోసం ఆపసోపాలు
- దళిత, క్రైస్తవ వ్యతిరేకిగా ముద్ర
- ప్రజలకు అందుబాటులో ఉండరనే భావన
- ఉండి టీడీపీ అభ్యర్థి రఘురామకృష్ణరాజుకు ఎదురుగాలి
- ఓటమి భయంతోనే కేడర్‌పై చిర్రుబుర్రులు

సాక్షి, భీమవరం: బ్యాంకు అప్పులకు సంబంధించిన వ్యవహారాలు, సీబీఐ కేసుల నేపథ్యంలో ఢిల్లీలోనే ఉంటూ లాబీయింగ్ చేసుకునేందుకు ఎంపీ సీటుపై చాలానే ఆశలు పెట్టుకున్నారు రఘురామకృష్ణరాజు. తానే నరసాపురం కూటమి అభ్యర్థినంటూ తాడేపల్లిగూడెం జెండా సభలో స్వయంగా ప్రకటించేసుకున్నారు. ఇంతకన్నా భారీ సభ ఏర్పాటు చేస్తానంటూ బిల్డప్‌లూ ఇచ్చారు. అంతలోనే సీన్ రివర్స్ అయ్యింది. కేంద్రంలో ఆయన పలుకుబడి ఏ పాటిదో సీట్ల కేటాయింపుల్లోనే తేలిపోయింది. బీజేపీ సీటు మరొకరికి ఇవ్వడంతో ఏం చేయాలో పాలుపోలేదు. మరికొద్ది రోజుల్లో మంచి మాట వింటారంటూ మీడియా ముందు బిల్డప్‌లు ఇస్తూ ఎన్ని పైరవీలు చేసినా, జిల్లాలోని కూటమి అసెంబ్లీ అభ్యర్థులందరితో సంప్రదింపులు చేయించినా బీజేపీ నిర్ణయాన్ని మార్చలేకపోయారు. ఏదో క చోట నుంచి పోటీ చేయకపోతే తన బిల్డప్‌లు పని చేయవనుకున్నారేమో ఉండి సిట్టింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజు సీటుకు ఎసరుపెట్టి ఉండి అసెంబ్లీ నుంచి పోటీలో నిలిచారు.

గెలుపు కోసం ఆపసోపాలు

గత ఎన్నికల ప్రచారంలో తప్ప స్వతహాగా రఘురామకృష్ణరాజు ప్రజల మధ్య తిరిగింది ఏమీలేదు. నియోజకవర్గానికి వచ్చినా సొంత సామాజికవర్గంలోని కొందరితో తప్ప మిగిలిన సామాజిక వర్గాల వారిని పట్టించుకున్నది లేదు. నిత్యం తన సొంత వ్యవహారాల్లో తలమునకలై ఉండే ఆయనకు, నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు, వారి కష్టాలు, మౌలిక పరమైన అవసరాల గురించి అవగాహన ఏ మేరకు ఉందనేది ప్రశ్నార్థకమే. ఇప్పుడు ఆయనకు అదే పెద్ద సమస్యగా తయారైందని స్థానికంగా చర్చ నడుస్తోంది. ఎల్లప్పుడూ స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు, మరోపక్క రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం కలిగి, ప్రస్తుతం టీడీపీ రెబల్‌గా బరిలో నిలిచిన వేటుకూరి వెంకట శివరామరాజు నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. మునుపెన్నడూ లేని విధంగా గత ఐదేళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం అధికారపక్ష అభ్యర్థి పీవీఎల్‌కు లాభించే అంశం కావడంతో పాటు ఇప్పటికే ఆయన ప్రచారంలో ముందంజలో ఉన్నారు.

దళితులు, క్రైస్తవులపై చిన్నచూపు

దళితులు, క్రైస్తవులు టీడీపీకి ఓట్లే వేయరన్న భావనలో రఘురామకృష్ణరాజు వారిని చిన్నచూపు చూస్తున్నారన్న ప్రచారం ఎక్కువగానే ఉంది. ఆయా ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారానికి ఆయన పెద్దగా ప్రాధాన్యమివ్వడం లేదంటున్నారు. ఎప్పుడూ ఢిల్లీ, హైదరాబాద్‌లో ఉంటూ నియోజకవర్గ ప్రజలకు ఆయన అందుబాటులో ఉండరని, సామాన్యులకు అపాయింట్‌మెంట్ దొరకడం కష్టమేనంటూ ప్రత్యర్థులు చేస్తున్న ప్రచారం రఘురామను ఇరకాటంలో పడేస్తుందని స్థానికంగా చర్చించుకుంటున్నారు. తన ఎన్నికల ప్రచారానికి పెద్దగా స్పందన లేకపోవడం, రోజురోజుకూ విజయావకాశాలు సన్నగిల్లుతుండటంతో నిరాశకులోనై చిన్నపాటి విషయాలకు కేడర్‌పై ఆయన చిర్రుబుర్రులాడుతున్నారని సమాచారం.

అసమ్మతి సెగలు

టీడీపీకి చెందిన కొందరు నేతలు పార్టీని వీడి రెబల్‌గా పోటీలో ఉన్న శివరామరాజు వెంట వెళ్లిపోగా మిగిలిన వారిలో అధిక శాతం మంది సిట్టింగ్ ఎమ్మెల్యే రామరాజు వర్గమే. సీటు మార్చొద్దంటూ రామరాజుకు మద్దతుగా ఆందోళన చేసిన టీడీపీ నాయకులను బెట్టింగ్‌రాయుళ్లని రఘురామ అనుచిత వ్యాఖ్యలు చేయడం పార్టీలో అంతర్గతంగా అసమ్మతి జ్వాలలు రగిలిస్తూనే ఉంది. పైకి రామరాజుతో కలిసి చిరునవ్వులు చిందిస్తున్నా సిట్టింగ్ సీటును లాక్కోవడంపై ఆయన వర్గం ఎంత వరకు తనకు సహకరిస్తారనే అనుమానం రఘురామను వెంటాడుతోందంటున్నారు. జనసేన కేడర్‌పైనే ఆయన నమ్మకం పెట్టుకున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే కాపులను ఉద్దేశించి గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలు, కాపు యువకులపై కేసులు పెట్టి స్టేషన్‌లో పెట్టించిన సంఘటనలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. 'మీరు కాపు కాసే వారు మీ పని మీరు చేసుకోండి.. నార తీసే వృత్తి వేరు, తాట తీసే వృత్తి వేరంటూ' ఆయన చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ పరిస్థితుల్లో జనసేన కేడర్ అన్నీ మర్చిపోయి ఆయనకు ఎంతవరకు కలిసివస్తారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

'ల్యాండ్ టైట్లింగ్' పుట్టింది

టీడీపీ హయాంలోనే

మంత్రి కారుమూరి వెల్లడి



తణుకు అర్బన్: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పుట్టింది టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అయినా చంద్రబాబు అండ్ కో జగన్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తణుకులోని క్యాంపు కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో అసెంబ్లీ సాక్షిగా టీడీపీ నేత పయ్యావుల కేశవ్ ఈ యాక్ట్‌కి సపోర్ట్ చేస్తూ బిల్లు పాస్ చేసి పంపిస్తున్నానని చెప్పిన విషయానికి సంబంధించిన అప్పటి వీడియోను మంత్రి కారుమూరి మొబైల్‌లో చూపించారు. ఈ యాక్ట్ రాష్ట్రంలో అమలులో లేనప్పటికీ ఎన్నికల సమయంలో చంద్రబాబు, పచ్చమీడియా జగన్ ప్రభుత్వంపై బురద చల్లాలని చూస్తున్నాయని దుయ్యబట్టారు. ఇప్పటికే ఎన్నికల అధికారి ఫిర్యాదు మేరకు చంద్రబాబును ఏ1, లోకేష్‌ను ఏ2 గాను పరిగణించి సీఐడీ కేసు నమోదుచేసినట్టు చెప్పారు. ఇటువంటి దుష్ప్రచారం చేస్తున్న వారందరినీ జైలులో వేయడమే తగిన శిక్ష అని ఆయన స్పష్టం చేశారు. సిగ్గు ఎగ్గు లేకుండా చంద్రబాబు ప్రవర్తిస్తున్న తీరుతో ఆయనను మెంటల్ ఆస్పత్రికి చేర్చాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్‌లో అప్పుడే రూ.4 వేలు పింఛను పథకం ఎత్తేశారని, ఇక ఆ మేనిఫెస్టోని చెత్తబుట్టలో పారేయాలని ఎద్దేవా చేశారు. ఇంతటి దుర్మార్గాలకు తెరతీస్తున్న చంద్రబాబును ప్రజలు రాళ్లతో కొట్టే రోజులు వస్తాయన్నారు. కూటమి మేనిఫెస్టోను ముట్టుకోవడానికి కూడా బీజేపీ నేతలు ఇష్టపడలేదని గుర్తుచేశారు.

దాడులకు దిగుతున్న టీడీపీ దుర్మార్గులు

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏలూరు పార్లమెంట్ పరిధిలో కారులో వెళ్తున్న ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌పై టీడీపీ మూకలు దాడికి దిగిన తీరు దుర్మార్గమని మంత్రి కారుమూరి అన్నారు. ఎన్నికల ప్రచారాలు అన్ని పార్టీల వారూ చేసుకోవాల్సినవేనని, కానీ రాబోయే ఓటమిని దృష్టిలో పెట్టుకుని ఓర్వలేనితనంతో టీడీపీ నేతలు దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. కాన్వాయ్‌లో ఉన్న కార్ల అద్దాలను పగులగొట్టి దాడికి దిగడం టీడీపీకే చెల్లిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన సిద్ధాంతాల ప్రకారం ప్రజాప్రతినిధులను, పార్టీ శ్రేణులను ఒక క్రమశిక్షణతో నడిపిస్తున్నారని గుర్తుచేశారు.

ఓటమి భయంతోనే పితాని దుష్ప్రచారం

- అవినీతిపరులు ఎవరో ప్రజలకు తెలుసు
- డ్రెడ్జింగ్‌తో ఇసుక దోచుకున్న ఘనులు మీరే..
- మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు మండిపాటు



తూర్పుపాలెంలో విలేకరులలో మాట్లాడుతున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పెనుగొండ: దొంగతనం చేసిన దొంగే.. దొంగా దొంగా అని అరిచినట్టు ఉందని, ఓటమి భయంతోనే అవినీతికి పాల్పడిన మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఇతరులపై బురద జల్లడానికి దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ ఆచంట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తీవ్రంగా విమర్శించారు. సోమవారం తూర్పుపాలెంలోని కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి శ్రీనివాసవర్మ, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పితాని సత్యనారాయణపై విరుచుకుపడ్డారు. పితాని, ఆయన అనుచరులు ఇష్టమొచ్చినట్టు దుర్భాషలాడుతున్నారని మండిపడ్డారు. వారు 15 ఏళ్లలో ఏనాడూ ప్రజలను ఆదుకోలేదని, అయోధ్యలంకలో టీడీపీ కాలంలో డ్రెడ్జింగ్‌తో ఇసుక తవ్విన ఘనులు పితాని తనయుడు వెంకట్ అని విమర్శించారు. ఆనాడు సుధీర్ అనే వ్యక్తితో కలిసి, రేషన్ కార్డుకు రూ.2 వేలు ఇచ్చి దోచుకొన్నది ఎవరని ప్రశ్నించారు. పెనుగొండలో కోడి పందేల దిబ్బను పూడ్చే వంకతో రాజశేఖర్ అనే వ్యక్తితో కలసి పితాని తనయుడు భీమవరం పరిసర ప్రాంతాల్లో ప్రైవేట్ లేఅవుట్లు పూడ్చినదెవరని ప్రశ్నించారు. తాను ఏనాడూ ఇసుకలో తలదూర్చలేదని, ఆలయాలు, చర్చిలు, పేదల ఇళ్ల నిర్మాణాలకు ఇసుక, బొండు మట్టి కావల్సివస్తే ఇప్పించి, వారికి సొంత సొమ్ములు చెల్లించామన్నారు. అలాగే బొండు మట్టిని ప్రభుత్వ కార్యాలయాలు, పేదల ఇళ్లకు కేవలం రవాణా చార్జీలకు అందించామన్నారు.

కరోనాలో ప్రజలు కనిపించలేదా..

కరోనా కష్టకాలంలో ఇంట్లోనే ఉండిపోయిన నాయకుడు పితాని అన్ని శ్రీరంగనాథరాజు ఎద్దేవా చేశారు. తాను పెనుగొండ ప్రజలను సొంత ఖర్చులతో ఆదుకున్నానని, వరదల సమయంలో ప్రజలతో పాటు మూగజీవాలకు అండగా నిలిచామన్నారు. బియ్యం, కూరగాయలు, పాలతో పాటు తొలిసారి ప్రభుత్వం నుంచి పశువుల దాణా కూడా ఇప్పించామన్నారు. పితాని హయాంలో జరిగిన పనుల్లోనూ నాణ్యత లేదని విమర్శించారు. పితాని తనయుడు వెంకట్ పర్యవేక్షణలో పెనుగొండ–మార్టేరు రోడ్డును నాణ్యతాలోపంతో నిర్మించారని, దీంతో రహదారి అంతా గోతులమయంగా మారిపోయిందన్నారు. అయితే తాము వేసిన రహదారి చెక్కుచెదరలేదని అన్నారు. వరదల సమయంలో లంక భూముల్లో రైతులు ఇబ్బంది పడుతుంటే ఏనాడైనా పరిష్కారానికి ఆలోచించారా అని పితానిని ప్రశ్నించారు. తాము సీ క్లాస్ పట్టాలకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని సీఎం జగన్‌ను కోరితే రాష్ట్రమంతా అమలు చేశారని చెప్పారు.

అయోధ్యలంక వారధిపైనా అసత్యాలు

అయోధ్యలంక వారధిపై పితాని దుష్ప్రచారం చేస్తున్నారని శ్రీరంగనాథరాజు ధ్వజమెత్తారు. అయోధ్యలంక వారధికి రూ.135 కోట్లు మంజూరు చేయించానని చెబుతున్నారని, ఆ జీఓ ఎక్కడ ఉందో, సాంకేతిక అనుమతులు ఎక్కడ ఉన్నాయో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారధి నిర్మాణానికి సీఎం జగన్ రూ.75 కోట్లతో అంచనాలు తయారు చేయించారన్నారు. బ్యాంకు రుణం కోసం ప్రతిపాదనలు కూడా చేశారన్నారు. వాస్తవాలు ప్రజలకు తెలియనివ్వకుండా పితాని కుయుక్తులు పన్నుతున్నారని విమర్శించారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఆచంటలో వైఎస్సార్‌సీపీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పితాని దుష్ప్రచారాలు, బూటకపు మాటలు మాని హుందాగా వ్యవహరించాలని హితవుపలికారు.

భోజనాలపై వ్యాఖ్యలు దారుణం

నిత్యం తాను రెండు వేల మందికి భోజనాలు పెడుతున్నానని, గుంటూరు, అల్లంపురం ఆస్పత్రిలో భోజనాలు పెడుతున్నానని శ్రీరంగనాథరాజు అన్నారు. భోజనాలపైనా పితాని ప్రజలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని అన్నారు.

కౌన్సిలర్‌గా కూడా గెలవలేని వ్యక్తి వర్మ

బీజేపీ ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ కౌన్సిలర్‌కు ఎక్కువ.. ఎంపీకీ తక్కువ అని శ్రీరంగనాథరాజు ఎద్దేవా చేశారు. భీమవరంలో కనీసం కౌన్సిలర్‌గా కూడా గెలవలేని వ్యక్తి స్థాయి మరిచి విమర్శలు చేస్తున్నారన్నారు. గిరిజన భూములపై సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారాన్ని శ్రీరంగనాథరాజు తిప్పికొట్టారు. దేశంలోని 8 రాష్ట్రాల్లో తాము వ్యాపారాలు చేస్తున్నామని, అవినీతికి పాల్పడాల్సిన అవసరం తనకు లేదని స్పష్టం చేశారు.

టైట్లింగ్ యాక్టుపైనా దుష్ప్రచారం

డిజిటల్ ఇండియాలో భాగంగా చేసిన టైట్లింగ్ యాక్టుకు అసెంబ్లీలో టీడీపీ మద్దతు పలికిందని శ్రీరంగనాథరాజు అన్నారు. టీడీపీ నేత పయ్యావుల కేశవ్ మంచిదంటూ వ్యాఖ్యానించారని, అయితే ఇప్పుడు దుష్ప్రచారం చేస్తున్నారు అని శ్రీరంగనాథరాజు మండిపడ్డారు. ఎంపీపీలు కేవీఎస్ నారాయణరెడ్డి (వాసు), పూతినీడి వెంకటేశ్వరరావు (పెద్ద) పాల్గొన్నారు.

ఈఎస్ఐ స్కామ్‌లో దాక్కుంది ఎవరూ..

ఈఎస్ఐ స్కామ్‌లో రాజస్థాన్ వెళ్లి దాక్కొన్నది ఎవరని శ్రీరంగనాథరాజు ప్రశ్నించారు. 15 ఏళ్ల అధికారంలో ఉండి శెట్టిబలిజలకు చేసిన న్యాయం ఏంటో పితాని చెప్పాలన్నారు. తాను ఐదేళ్లలో శెట్టిబలిజలకు 80 శాతం పనులు చేశానని చెప్పారు. శెట్టిబలిజ మహిళలకు అండగా నిలిచామన్నారు. అయితే ఈరోజు శెట్టిబలిజ కులాలను పితాని బెదిరిస్తున్నారని విమర్శించారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

తొలిరోజు 7,540 పోస్టల్ బ్యాలెట్ల వినియోగం



భీమవరంలో క్యూలైన్‌లో ఓటు వేసేందుకు బారులు తీరిన ఉద్యోగులు

భీమవరం/భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లాలో తొలిరోజు సోమవారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించినట్టు కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని ఆర్డీఓ కె.శ్రీనివాసులతో కలిసి ఆయన పర్యవేక్షించారు. పలు ప్రాంతాల్లో ఓటింగ్‌కు పెద్ద ఎత్తున ఉద్యోగులు తరలివచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మంగళవారం కూడా ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా బ్యాలెట్ ఓటును వినియోగించుకోవచ్చునన్నారు. అలాగే 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో బ్యాలెట్ ఓటు వేయవచ్చునన్నారు. జిల్లాలో మొత్తం పోస్టల్ బ్యాలెట్‌కు 13,854 మంది దరఖాస్తు చేసుకోగా తొలిరోజు 7,540 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్టు చెప్పారు. నియోజకవర్గాల వారీగా.. ఆచంటలో 1,483 మందికి 855 మంది, పాలకొల్లులో 2,021 మందికి 1,357 మంది, నరసాపురంలో 1,583 మందికి 888 మంది, భీమవరంలో 2,781 మందికి 1,295 మంది, ఉండిలో 1,625 మందికి 1,034 మంది, తణుకులో 2,156 మందికి 1,138 మంది, తాడేపల్లిగూడెంలో 2,011 మందికి 973 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పక్కాగా ఈ ప్రక్రియను నిర్వహించడం కీలకమన్నారు. ఎన్నికల విధుల్లో ఉండి జిల్లాలో ఓటుహక్కు కలిగి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు నియోజకవర్గ ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చని తెలిపారు.



ఉద్యోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

రెండు రోజులపాటు ఎన్నికల శిక్షణ

భీమవరం(ప్రకాశంచౌక్): జిల్లాలో పీఓలు, ఏపీఓల శిక్షణ కార్యక్రమాన్ని ఈనెల 8, 9 తేదీల్లో నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ నుంచి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఆర్వోలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ విజయవంతమైందని, ఇదే స్ఫూర్తితో రెండో రోజూ కూడా పనిచేయాలని సూచించారు. ఎన్నికల విధులలో ఉన్న ప్రతి అధికారి, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల శిక్షణలో భాగంగా పోలింగు సామగ్రి పంపిణీ, మాక్ పోలింగ్, పోలింగ్ నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు. బృందాలుగా ఏర్పాటుచేసి ఒక్కో సిబ్బందికి వ్యక్తిగతంగా కూడా శిక్షణ ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్యుత్ కోత లేకుండా చూడాలన్నారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం తెలిసేలా పోల్ డే మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్ (పీడీఎంఎస్)ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. మాక్ పోలింగ్ సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, వివిధ పార్టీల ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. డీఆర్వో జె.ఉదయ భాస్కరరావు, సీపీఓ ఎం.మోహనరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, ఈడీఎం ఎం.కిరణ్, డీఐఓ బి.బాలయ్య, ఎన్నికల సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

భారీగా తెలంగాణ మద్యం పట్టివేత


నిందితుడు, తెలంగాణ మద్యం సీసాలతో సెబ్ అధికారులు

నూజివీడు : మండలంలోని సుంకొల్లులో ఎస్ఈబీ అధికారులు సోమవారం భారీగా తెలంగాణ మద్యాన్ని పట్టివేశారు. ఎస్ఈబీ డీఎస్పీ జనార్దన్‌నాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎస్ఈబీ నూజివీడు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పీ వెంకటరమణ ఆధ్వర్యంలో తెల్లవారుజామున యనమదల వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా జీ కొండూరుకు చెందిన బల్లా పవన్‌కుమార్ ద్విచక్రవాహనంపై రెండు కేసుల తెలంగాణ మద్యం తీసుకెళుతూ పట్టుబడ్డాడు. దీంతో అతనిని విచారించగా సుంకొల్లులోని అతని మామ ఇంటి వద్ద మరో తెలంగాణ మద్యం 10 కేసులు ఉన్నట్లు తేలడంతో వాటితో సహా మొత్తం 576 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిఘా ఎక్కువగా ఉండటంతో మామ ఇంటి వద్ద కేసులు ఉంచి జీ కొండూరులో అమ్ముతున్నట్లు నిందితుడు తెలిపాడన్నారు. ఇతనిపై జగ్గయ్యపేటలో సైతం కేసు నమోదైందన్నారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు చెప్పారు.

ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల చదువుకు చేయూత

ఏలూరు (ఆర్ఆర్‌పేట): చదువులో రాణిస్తూ, ఆర్థిక కారణాల వల్ల చదువుకోలేని విద్యార్థులను ఆదరించాలనే లక్ష్యంతో స్పృహ ఎడ్యుకేషనల్ ఎంపవర్‌మెంట్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశామని ఆ ట్రస్ట్ ప్రతినిధులు ఎ.సర్వేశ్వరరావు, టీ రూజ్‌వెల్ట్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతిలో 525కు పైగా మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన అనాథలు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన విద్యార్థులకు తమ ట్రస్ట్ ద్వారా చేయూత అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతిష్టాత్మకమైన నిట్ విద్యా సంస్థల్లో చదువుకోవడానికి అటువంటి విద్యార్థులకు సహకారం అందిస్తామన్నారు. దీని కోసం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో 525కు పైగా మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సీట్ (స్పృహ ఎడ్యుకేషనల్ ఎంపవర్‌మెంట్ ట్రస్ట్) పరీక్ష ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్నామన్నారు. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 7వ తేదీ సాయంత్రం వరకు గడువు ఉందన్నారు. పరీక్ష ఈ నెల 11వ తేదీన ఉదయం 11 గంటల నుంచి ఒంటి గంట వరకూ రాజమండ్రిలోని తిరుమల విద్యాసంస్థలో నిర్వహిస్తామన్నారు.

టీడీపీ, జనసేనకు గుడ్‌బై

వైఎస్సార్ సీపీలోకి భారీగా నాయకులు, కార్యకర్తల చేరికలు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు ఆ పార్టీలకు గుడ్‌బై చెప్పి వైఎస్సార్ సీపీలో చేరేందుకు క్యూ కడుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో పెద్ద ఎత్తున పార్టీలో చేరడమే కాక తమ అనుచరులను చేర్పిస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై తమకున్న అభిమానాన్ని చాటుతున్నారు.

తాడేపల్లిగూడెం : జనసేన, ఇతర పార్టీలకు చెందిన నేతలు కొందరు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరి కొందరు మంత్రికి మద్దతు ప్రకటించారు.జనసేన పార్టీకి చెందిన మల్లిపూడి కనకదుర్గ సీపీ నాయకులు కొట్టు నాగేంద్ర ఆధ్వర్యంలో కొట్టు సత్యనారాయణ సమక్షంలో పార్టీలో చేరారు. ప్రజారాజ్యం, కాంగ్రెస్, జనసేన పార్టీలలో గత 15 సంవత్సరాలుగా వివిధ హోదాలలో సేవలు అందించారు. ఆమె అత్యంత చురుకైన నాయకురాలని డిప్యూటీసీఎం కొట్టు ప్రశంసించారు. పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పాతూరుకు చెందిన సీనియర్ టీడీపి నాయకులు, రైతాంగసమాఖ్య నాయకులు తొలితరం టీడీపి నాయకుడు కర్రి సీతారామయ్య మంత్రి విజయానికి సహకరిస్తానని హామీ ఇచ్చారని మాజీ ఎమ్మెల్యే ఈలి నాని ప్రకటించారు. ఏడవ వార్డుకు చెందిన వ్యాపారవేత్త మేడపాటి చెల్లారెడ్డి మంత్రి సమక్షంలో వైసీపిలో చేరారు. నాని, పసల, వడ్డి వంటి నాయకులతో ఫుల్ జోష్‌తో ఉన్న వైసీపి సీనియర్ నాయకుల చేరికతో మరింత పుంజుకుంది. ఈ కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే ఈలినాని, రావుల శంకరరావు, కర్రి భాస్కరరావు, కొట్టు నాగేంద్ర, రామగాని శ్రీనివాసు, కోడే సత్యశ్రీనివాసు, పుప్పాల శివాజీ , చామన సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ముదునూరి సమక్షంలో..

నరసాపురం రూరల్: నరసాపురం మండలం వేములదీవివెస్ట్ గ్రామానికి చెందిన పంచాయతీ వార్డు మెంబర్లు మైలా వీరాస్వామి తన అనుచరులు 50 మందితో కలిసి ఎమ్మెల్యే, నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ప్రసాదరాజు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరిలో మైలా చిన్నారావు, మైల కృష్ణంరాజు, మైలా బండిరాజు, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, కొండయ్య, మాత్రాజు, బాలకృష్ణ, కొప్పాడి హరీష్, చంద్రరావు తదితరులు ఉన్నారు. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు పాల్గొన్నారు. అలాగే ఎల్బీచర్ల గ్రామం చవ్వాకుల మెరకలో జనసేన పార్టీకి చెందిన సుమారు 20 మంది వైఎస్సార్ సీపీ నేతలు బందన పూర్ణచంద్రరావు, బొడ్డు ఆశీష్ ఆధ్వర్యంలో ముదునూరి ప్రసాదరాజు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరిలో చొపల్ల నరేష్, పొన్నమండ భాస్కర్, పొన్నమండ వర్మ, కొల్లాటి రామలక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

మొగల్తూరులో జనసేన నుంచి..

మొగల్తూరు : వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని నరసాపురం వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు సూచించారు. మొగల్తూరు పంచాయతీ వార్డు సభ్యుడు రామనాథం బుజ్జి జనసేన నుంచి తన అనుచరులు 20 మందితో ప్రసాదరాజు సమక్షంలో సోమవారం వైఎస్సార్ సీపీలో చేరడంతో వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ ఈనెల 13న జరగబోయే ఎన్నికలలో నరసాపురం నియోజకవర్గంలో పోటీలో ఉన్న వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి అహర్నిషలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి నాని, పాలా రాంబాబు, దొంగ మురళీకృష్ణ, బోక్కా నాగరాజు, పాలా శేఖర్, కడలి నర్సయ్య, కడలి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.


మంత్రికి మద్దతు పలికిన కర్రి సీతారామయ్య ఇంట్లో డిప్యూటీ సీఎం కొట్టు, మాజీ ఎమ్మెల్యే ఈలి నాని


మల్లిపూడి కనకదుర్గకు పార్టీ కండువా కప్పుతున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ


ప్రసాదరాజు సమక్షంలో పార్టీలో చేరిన ఎల్బీచర్ల చవ్వాకుల మెరక జనసేన పార్టీ కార్యకర్తలు


ముదునూరి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన వేములదీవి వెస్ట్ వార్డు మెంబర్లు, అనుచరులు


మొగల్తూరులో పార్టీ చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి

తూర్పుపాలెంలో శ్రీరంగనాథరాజు సమక్షంలో..


తూర్పుపాలెంలో శ్రీరంగనాథరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన ఆచంట నాయకులు

పెనుగొండ: ఎన్నికల సమీపిస్తుండటంతో వైఎస్సార్ సీపీలో ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తల చేరికలు ఊపందుకున్నాయి. సోమవారం తూర్పుపాలెంలో ఆచంట మండలం నుంచి వందలాది మంది కూటమికి చెందిన పార్టీల నాయకులు, కార్యకర్తలు తూర్పుపాలెంలో ఆచంట అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఆచంట పెద్దపేట వల్లూరు గాంధీనగర్, మాదాసువారిపాలెం, ఆచంట వేమవరం చింతపర్తివారిపాలెంలకు చెందిన మాదిగ సామాజిక వర్గం నుంచి సుమారు 70 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో వారికి చెరుకువాడ శ్రీరంగనాథరాజు సమక్షంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఖండవల్లి చంటి, యాళ్లగడ్డ నాగేశ్వరరావు, కంటిపాటి సుజనమ్మ, కంటిపాటి రాజేష్, కండవల్లి శ్రీను, రాపాక ప్రసాదు, కండవల్లి వీర వరలక్ష్మి, ఖండవల్లి సుందరమ్మ, గంగోలి శ్రీను, గంగోలి నాగమణి, ఆళ్లగడ్డ మంగ, ఖండవల్లి సౌజన్య, ఖండవల్లి నాగమణి, దొమ్మేటి గంగాధర్, ఖండవల్లి గంగ, చదలవాడ సాగర్, పవన్ కుమార్, పూసపాటి లక్ష్మణ్, చదలవాడ వంశీ, చదలవాడ నాని, కంకిపాటి వీరాస్వామి, కంకిపాటి నాగబాబు, కంకిపాటి సిద్ధు, చింటూ, చదలవాడ పుల్లయ్య, గంగోలు నరేష్, పూర్ణ మహేష్, దంగేటి ప్రసాద్, గంగోలు మనోహర్, వంశి, తానేటి మసేను, గంగోలు సంతోష్, చిల్లే చంటి, గంగోలు మోహన్, శివ, పెద్దిరాజు, తానేటి కుటుంబరావు, ప్రకాష్ ఉన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గంగోలు శ్రీనివాసు, దిద్దే శీను, నియోజకవర్గ యూత్ కన్వీనర్ కొడమంచిలి రాజు, కండవల్లి శ్రీను, బాలం రాజేంద్ర, ఖండవల్లి మహేష్, చదలవాడ ఆనంద్, పూసపాటి కృష్ణ, కొండేటి జోగేంద్ర పాల్గొన్నారు


శ్రీరంగనాథరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన వల్లూరు మహిళలు, నాయకులు

పెనుమదంలో ఉమాబాల, గుడాల గోపి సమక్షంలో..

పోడూరు : పెనుమదం పెదపేటలో టీడీపీ, ఇతర పార్టీలకు చెందిన 20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. పెనుమదంలో సోమవారం నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల, ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోపి, ఉమాబాల మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద, సామాన్య కుటుంబాలన్నీ లబ్ధి పొందుతున్నాయన్నారు. అన్నివర్గాల ప్రజలు ప్రస్తుత ఎన్నికల సమయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు పలికి అండగా నిలుస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీలో చేరిన మహిళలు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న పారదర్శకమైన, అవినీతి రహిత పరిపాలన చూసి ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొత్రపాటి వీరాస్వామి, స్థానిక నాయకులు తణుకుల రత్నంరాజు, వస్కా శ్రీను, కుసుమె జయరాజు, పీతల సాల్మన్‌రాజు, స్థానిక యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

అరాచక కూటమిని నమ్మొద్దు

- ఉప ముఖ్యమంత్రి, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ
- తాడేపల్లిగూడెంలో ఆత్మీయ సమావేశం

తాడేపల్లిగూడెం అర్బన్: తాడేపల్లిగూడెంలో నియోజకవర్గంలో అరాచక కూటమిని ప్రజలు నమ్మవద్దని, సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి మన నమ్మకమని, మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం మనదే అని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి, తాడేపల్లిగూడెం అసెంబ్లీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ అన్నారు. సోమవారం పలు వార్డుల్లో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. అనంతరం 16వ వార్డులో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వాలు వచ్చి వెళ్లినా వైఎస్ జగన్‌మోహనరెడ్డి అందించిన సంక్షేమ పాలనను ఎవరూ అందించలేకపోయారన్నారు. జగన్ ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్‌లు ప్రజలు మభ్యపెట్టే మాటలు మాట్లాడుతున్నారన్నారు. జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తామూ అమలు చేస్తామని చెబుతున్నారు. గతంలో జగన్ సంక్షేమ పథకాల కారణంగా రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని విమర్శలు చేసిన వీరే ఇప్పుడు జగన్‌ను అనుసరిస్తున్నారన్నారు. పచ్చమీడియా పత్రికలు అభూత కల్పనలతో ప్రజలను ఏమార్చేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. తాడేపల్లిగూడెంలో పచ్చకూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్న అభ్యర్థి మున్సిపల్ చైర్మన్‌గా ఏమి అభివృద్ధి చేశాడో చెప్పాగలడా అని ప్రశ్నించారు. తాను నియోజవర్గ ఎమ్మెల్యేగా ఉపముఖ్యమంత్రిగా తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి రూ.1100 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేయించానని తెలిపారు. వాటన్నింటినీ తాను చేస్తానని చెప్పడం జనసేన అభ్యర్థి చేతకానితనాన్ని తెలియజేస్తుందన్నారు. రౌడీ షీటర్లు, గూండాలు కూటమిలో చెలామణి అవుతున్నారన్నారు. ఏదో విధంగా గెలిచి పట్టణంలో గతంలో విధంగా క్లబ్బులు, సెటిల్‌మెంట్లు, దందాలు చేసుకోవడానికి ఇప్పటి నుంచే కుట్రలు చేస్తున్నారన్నారని మంత్రి కొట్టు ఆరోపించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఈ నెల 13న నిర్వహించే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఓటింగ్ మిషన్‌లో ఇద్దరికీ ఒకటో నంబర్ వచ్చిందని, ఒకటో నంబర్‌ను రెండు మిషన్లలో రెండు సార్లు నొక్కాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నాయకులు ఈలి వెంకట మధుసూదనరావు (ఈలి నాని) మాట్లాడుతూ భవిష్యతు సంతోషంగా గడపడానికి మళ్లీ వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండుమోగుల బలుసులు, చామన సూర్యచంద్రరావు, ఆరమిల్లి రావి, చీకటిమిల్లి మంగరాజు, వేములగాంధీ తదితరులు పాల్గొన్నారు.


గూడెం 16వ వార్డులో ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొట్టు సత్యనారాయణ



టీడీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

మంత్రి, తణుకు ఎమ్మెల్యే అభ్యర్థి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

తణుకు టౌన్: ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై రాజకీయం చేసి ఎన్నికలలో లబ్ధి పొందాలనే లక్ష్యంతో చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని జగనన్న కాలనీ వాసులెవరూ నమ్మవద్దని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి, తణుకు ఎమ్మెల్యే అభ్యర్థి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. సోమవారం తణుకు మండలంలోని వేల్పూరు, మండపాక, పైడిపర్రు తదితర గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో కారుమూరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని, అసలు అలాంటి చట్టం ఏదీ మనుగడలో లేదని, దీనిపై ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో చంద్రబాబు, లోకేష్‌లపై ఏ1, ఏ2లుగా కేసులు నమోదు చేసి విచారణ చేస్తున్నారని చెప్పారు. పేదల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఖరీదైన భూములను ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేసి వాటిని రిజిస్ట్రేషన్ చేసి ఒరిజినల్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారన్నారు. అయితే టీడీపీకి చెందిన కొంతమంది గ్రూపులుగా వచ్చి ప్రజలకు సంబంధించిన భూములకు సంబంధించిన ఒరిజినల్ ప్రతాలను ప్రభుత్వం వద్దే ఉంచుకుంటున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనతో ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని వాటిని నమ్మవద్దన్నారు. జగనన్న కాలనీలలో అన్ని మౌలిక వసతుల కల్పించి శాటిలైట్ సిటీలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. పార్టీ మండల అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, ఏఎంసీ వైస్ చైర్మన్ మారిశెట్టి శివశంకర్, పట్టణ సచివాలయాల కన్వీనర్ ఇండుగపల్లి బలరామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉండవల్లి జానకి, సొసైటీ అధ్యక్షురాలు వై.విజయమూర్తి, ఎంపీటీసీ కాళ్ల సన్యాసిరావు, గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పెండ్యాల మణికంఠ, రామారావు, కాలనీల పెద్దలు పాల్గొన్నారు. మండపాకలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలను మంత్రి కారుమూరి కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూలీలను, అక్కడే ఉన్న గీత కార్మికులను కలిసి ఓట్లను అభ్యర్థించారు.


మండపాక జగనన్న కాలనీ వాసులతో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కడదాం

భీమవరం ఎమ్మెల్యే అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కడదామని భీమవరం ఎమ్మెల్యే అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని తాడేరు, బేతపూడి, తుందుర్రు, జొన్నలగరువు గ్రామాలలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014లో చంద్రబాబు 600 పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. డ్వాక్రా మహిళలు, రైతులు అధిక వడ్డీలకు అప్పులు చేసి బ్యాంకులకు కట్టి మోసపోయారని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీలు ఇస్తే తప్పకుండా నెరవేరుస్తాడని ఆయనకు అండగా ఉందామన్నారు. భీమవరం నియోజకవర్గ ప్రజలు తనకు రెండు సార్లు అవకాశం ఇవ్వడంతో రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చదిద్దానన్నారు. 2004 నుంచి 2009 వరకు, 2019 నుంచి 2024 వరకు తాను చేసిన అభివృద్ధి పనులు ల్యాండ్ మార్క్‌గా ప్రజలకు కనిపిస్తున్నాయన్నారు. పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన అంజిబాబు తన హయాంలో చేసిన ఒక్క శాశ్వత అభివృద్ధి పని ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. కరోనా సమయంలో ప్రజల పడుతున్న ఇబ్బందులను, కష్టాలను ఒక్కసారైనా పరిశీలించారా అని ప్రశ్నించారు. భీమవరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలు తనకు అండగా ఉండాలని కోరారు. నియోజకవర్గంలో తనను, నరసాపురం ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ సభ్యులు కాండ్రేగుల నరసింహరావు, మండల పార్టీ అధ్యక్షులు తిరుమాని ఏడుకొండలు, జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, సర్పంచ్‌లు ఆరేటి పెద్దబ్బు, సోడదాసి లలిత కుమారి, నామన మహేష్, బండి శక్తీశ్వరసాంబమూర్తి, శిరిగినీడి ప్రసాద్, నామన నాని, కొట్టి కుటుంబరావు, కడియం వెంకటేశ్వరరావు, సమతం ఉమా, బుంగా ప్రహ్లాదుడు, జడ్డు తాతాలు పాల్గొన్నారు.


తాడేరులో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న భీమవరం ఎమ్మెల్యే అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్

క్లుప్తంగా

ఉమా చంద్రశేఖర్‌స్వామికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో ఉమా చంద్రశేఖర్ స్వామి

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరీ పంచాయతన క్షేత్రంలో మాస శివరాత్రి పురస్కరించుకొని సోమవారం ఉమా చంద్రశేఖర్‌స్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. పంచామృతాలతో వివిధ ఫలరసాలు, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు, అలంకరణలు చేశారు. ఆర్యవైశ్యులు నున్న బాల త్రిపుర సుందరరావు, పేరూరి కాశయ్యలు పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

యువత లయనిజం వైపు పయనించాలి


ఇంటర్నేషనల్ పిన్స్, కిట్లు అందజేస్తున్న లయన్స్ క్లబ్ గవర్నర్, సభ్యులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): యువత లయనిజం వైపు పయనించాలని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ డైమండ్స్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కొప్పిశెట్టి రమణయ్య అధ్యక్షతన కొత్త సభ్యత్వ నమోదులు చేశారు. లయన్స్‌క్లబ్ జోన్ చైర్ పర్సన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు, వెజ్జు ధర్మారావు, పులి వీర రాఘువులు, వర్ధినీడి కపిరాజు, గేదెల అప్పన్న, చలంచర్ల శోభన్. నవీన్‌లకు ఇంటర్నేషనల్ పిన్‌లు, కిట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లారీ కింద పడి యువకుడికి తీవ్ర గాయాలు

తాడేపల్లిగూడెం రూరల్: లారీ చక్రాల కింద పడి యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం రాత్రి మండలంలోని పట్టింపాలెం శివారులో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టింపాలెం నుంచి వీరంపాలెం వైపు మోటారు సైకిల్‌పై అశోక్ వెళ్తున్నాడు. పట్టింపాలెం శివారు ఎస్ టర్నింగ్‌కు వచ్చే సరికి వీరంపాలెం నుంచి పట్టింపాలెం వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ హఠాత్తుగా బ్రేక్ వేయడంతో లారీ చక్రాల కిందికి మోటారు సైకిల్‌తోపాటు అశోక్ వెళ్లిపోవడంతో అతడి కాలికి తీవ్రగాయాలయ్యాయి. అతనిని తాడేపల్లిగూడెంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి, అక్కడ నుంచి రాజమహేంద్రవరం తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని రూరల్ పోలీసులు తెలిపారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

పెంటపాడు: మండలంలోని వల్లూరుపల్లి, దర్శిపర్రు, విప్పర్రు తదితర గ్రామాలలోని పోలింగ్ స్టేషన్‌లను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ రాజు ఆకస్మిక పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని వివరాలను నమోదు చేసుకొన్నారు. ప్రజల నుంచి వివరాలు తెలుసుకొన్నారు. ప్రధానంగా పెంటపాడు మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో ఆయన పర్యటన సాగింది. ఆయన వెంట గూడెం డీటీ శివశంకర్, విప్పర్రు గ్రామ కార్యదర్శి చక్రవర్తి, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

సంక్షేమానికి ఓటు వేయండి


తణుకులో జగనన్న కాలనీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి కారుమూరి


వేల్పూరులో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

- మంత్రి కారుమూరి పిలుపు
- జగనన్న కాలనీలో ఎన్నికల ప్రచారం

తణుకు అర్బన్: పారదర్శకంగా సంక్షేమం అందాలంటే ఫ్యాన్ గుర్తుపైనే ఓట్లేసి గెలిపించాలని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. తణుకు మున్సిపాల్టీ పరిధిలోని అజ్జరం పుంత, ఇరగవరం రోడ్డు, ఆర్టీవో కార్యాలయ ప్రాంతాల్లోని జగనన్న కాలనీల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి కారుమూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీకి ఓటేస్తే మళ్లీ జన్మభూమి కమిటీల రూపంలో పేదలను జలగల్లా పీల్చేస్తారని అన్నారు. చంద్రబాబు తనయుడు లోకేష్ అప్పుడే తన మార్కు రాజకీయాన్ని చూపించాడని కాకినాడ సభలో మాట్లాడుతూ మా కౌన్సిలర్స్ చెప్పిన వారికే పింఛన్లు, రైస్ కార్డులు ఇస్తామనడం వారి దుర్మార్గపాలన కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోందన్నారు. కాబట్టి ప్రజలు ఆలోచించి ఐదేళ్లపాటు మంచి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలబడి తణుకు అసెంబ్లీ అభ్యర్థి అయిన నన్ను, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాల్సిందిగా కోరారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ, నాయకులు తిర్రే విజయకృష్ణ, సుద్దుల పాండు, షేక్ ఫహీమా, షేక్ బాజీ, బెజ్జవరపు హేమశ్రీ, బెజ్జవరపు సాక్షి, అవినాష్, నారాయణ, డి.ప్రకాష్, మోహన్ పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకునే నాయకులను ఓడించండి

తణుకు టౌన్: గ్రామాల్లో అభివృద్ధిని కోర్టులో కేసుల ద్వారా అడ్డుకుంటున్న నాయకులను ఎన్నికల్లో ఓడించాలని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చెప్పారు. సోమవారం సాయంత్రం తణుకు రూరల్ మండలం వేల్పూరు, యర్రాయి చెరువు, మహాలక్ష్మీ చెరువు, కొమరవరం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో తణుకు ఎమ్మెల్యేగా తనకు, నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వేల్పూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, ఎంపీటీసీలు చుండ్రు శ్యామల, విజయదుర్గ, తాడిపర్తి సుజాత, వెంకట దుర్గ, కనక మహాలక్ష్మి, మహాలక్ష్మీ చెరువు సర్పంచ్ పాలా శ్రీను, కొమరవరం గ్రామ సర్పంచ్ కరిబండి రాజేశ్, సొసైటీ అధ్యక్షుడు నిమ్మకాయల సురేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గంటా శ్రీను, ఆయా గ్రామాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు బాసటగా నిలవాలి


మెట్ట ఉప్పరగూడెం గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైస్ ఎంపీపీ కట్టా రంగబాబు

తాడేపల్లిగూడెం రూరల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి ఒక్కరూ సీఎం జగన్‌కు బాసటగా నిలిచి, ఎన్నికల్లో గెలిపించాలని వైస్ ఎంపీపీ కట్టా రంగబాబు అన్నారు. సోమవారం మండలంలోని మెట్ట ఉప్పరగూడెం గ్రామంలో స్టార్ క్యాంపెయినర్లతో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగబాబు మాట్లాడుతూ అర్హత ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. తిరిగి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్ సీఎం కావాలన్నారు. నియోజకవర్గ అభ్యర్థి కొట్టు సత్యనారాయణకు, పార్లమెంట్ అభ్యర్థి ఉమాబాలకు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి జగన్ నాయకత్వాన్ని బలపర్చాలన్నారు. ఎల్.అగ్రహారంలో సొసైటీ డైరెక్టర్ సీలపాల రామన్న, అప్పారావుపేటలో మాదేపల్లి సూర్యనారాయణ, మాధవరంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జడ్డు హరిబాబు, కృష్ణాయపాలెం కంఠమణి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తారమట్ల శ్రీనివాస్, అడపా హరిబాబు, మాధవ్, కంకిపాటి శ్యామ్‌బాబు, నక్కా గంగాధర్, యజ్జరపు రామకృష్ణ, కొత్తపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశ పరీక్షలు


పరీక్ష కేంద్రంలో అభ్యర్థులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలకు గాను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ప్రవేశ పరీక్ష ఏపీఐసెట్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా తాడేపల్లిగూడెం శ్రీవాసవీ ఇంజనీరింగ్ కళాశాల పరీక్షాకేంద్రంలో ఉదయం నిర్వహించిన పరీక్షకు 250మందికిగాను 241మంది సాయంత్రం నిర్వహించిన పరీక్షకు 250మందికి గాను 231మంది హాజరైయారు. వివరాలను కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కుసుమకుమారి తెలిపారు. కేంద్ర కో–ఆర్డినేటర్‌లు ప్రతినిధులు పర్యవేక్షించారు.

గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

గ్రామాల్లో ప్రజల నుంచి విశేష స్పందన


అత్తిలి : ఉరదాళ్లపాలెంలో ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్


తణుకు టౌన్ : దువ్వలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

తణుకు టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ తణుకు రూరల్ మండలం దువ్వ గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. తణుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రుద్ర ధనరాజు, గ్రామ సర్పంచ్ అడ్డా బాబు, ఉప సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీలు అశోక్, శ్రీనివాసు, మండల రైతు విభాగం అధ్యక్షుడు దండు వెంకట కృష్ణంరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాల కృష్ణ, యూత్ అధ్యక్షుడు సునీల్, నాయకులు, కాపకాయల ప్రసాద్, సత్యనారాయణ శెనగన ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు. మండపాకలో మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు వై విజయమూర్తి, ఎంపీటీసీ కాళ్ల సన్యాసిరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెండ్యాల మణికంఠ, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉండవల్లి జానకి, రామారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తేతలిలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కోట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, సొసైటీ అధ్యక్షుడు పీ సతీష్ రాజు, కోట స్వామీజీ, దారం శ్రీను, భూపతిరాజు రామకృష్ణంరాజు, వలవల కిషోర్, భీమ చంద్రరావు, దాసరి అనంద్ పాల్గొన్నారు.

మరోసారి జగనన్నను ఆశీర్వదించండి

ఇరగవరం: మండలంలో వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం సూరంపూడి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. మరోసారి జగనన్నను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని జెడ్పీటీసీ పంపన అంజిబాబు కోరారు. సంక్షేమ పథకాలు కొనగాసాలంటే మళ్లీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించాలని తెలిపారు. ఎమ్మెల్యేగా కారుమూరి నాగేశ్వరరావును, ఎంపీగా గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు వెలగల సాయిబాబా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, కె ఇల్లిందలపర్రు, ఇరగవరం సొసైటీ అధ్యక్షుడు మల్లిరెడ్డి నాగార్జున, చవ్వాకులు శ్రీనివాస్, ఏఎంసీ ఉపాధ్యక్షులు మమిడి శెట్టి శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుడిపూడి నాగ సత్యనారాయణ, మహిళ అధ్యక్షురాలు కిరాణ్మయి సంర్పంచ్ కటరి చంద్రమణి, కటారి రాంబాబు, జుత్తిగ కిషోర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలపించండి


ఇరగవరం: సూరంపూడిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అత్తిలి: రాష్ట్రం ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా సంక్షేమ పాలన అందజేస్తోందని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ చెప్పారు. సోమవారం అత్తిలి మండలం ఉరదాళ్లపాలెం గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాయని, త్వరలో జరిగే ఎన్నికలలో తిరిగి వైఎస్సార్ సీపీని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రస్తుతం అమలు అవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ప్రజలందరూ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, సర్పంచ్ శింగంశెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు గుండుమోగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ద్వారానే అభివృద్ధి సాధ్యం


కొండేపాడులో వైఎస్సార్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో నాయకులతో ప్రచారం


జట్లపాలెం గ్రామంలో పార్టీ కరపత్రికలు పంపిణీ చేస్తున్న నాయకులు

పెంటపాడు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించుకోవాలని మండల వ్యవసాయసలహామండలి అధ్యక్షుడు కట్టుబోయిన కృష్ణప్రసాద్, పాలా గణపతిలు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం బి. కొండేపాడు, జట్లపాలెం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కొండేపాడు ఎస్సీ ఏరియా, వంతెనసెంటర్, నెహ్రూసెంటర్, జట్లపాలెం గ్రామంలో ఎస్సీ ఏరియా, పంచాయతీ రోడ్డు, పొరుపల్లి అమ్మవారి వీధి తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారాలు నిర్వహించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అభివృద్ధి ప్రధాత అయిన కొట్టు సత్యనారాయణను మరోసారి గెలిపించాలని కోరారు. నాయకులు దేవరశెట్టి రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు దేవరశెట్టి సత్యనారాయణ, గోడే శ్రీనివాస్, మద్రే కృష్ణమూర్తి, పంపన రాంబాబు, బండారు అప్పన్న, గూడూరి సూర్యనారాయణ, పబ్బా రామారావు, వద్రే రామకృష్ణ, సర్పంచ్ ఖండవల్లి మణిరాజు, గుమ్మళ్ల రత్నరాజు, దాసి బాబు, మీసాల మేషేన్, మాజీ సర్పంచ్ కట్టుబోయిన భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యురాలు కట్టుబోయిన వెంకటలక్ష్మి, పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్


తణుకులో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో పాల్గొన్న ఓటర్లు

తణుకు: తణుకులో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా సాగింది. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆరు బూత్‌ల్లో ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తణుకు నియోజకవర్గం పరిధిలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది మొత్తం 1999 మందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కల్పించారు. తణుకు నియోజకవర్గం పరిధిలోని మొత్తం 1570 ఓట్లు ఉండగా ఇతర జిల్లాల నియోజకవర్గం పరిధిలో 429 ఓట్లు మొత్తం 1999 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. సోమ, మంగళవారం పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించగా సోమవారం 1138 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఆర్వో బీవీ రమణ తెలిపారు.

ప్రశాంతంగా గూడెంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్


గూడెం కడకట్ల కోడే వెంకట్రావు మునిసిపల్ హైస్కూల్‌లో ఓటు వేయడానికి బారులు తీరిన ఓటర్లు

తాడేపల్లిగూడెం: నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సోమవారం ముమ్మరంగా సాగింది. తొలిరోజు 973 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరారు. నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్లు 1386 ఉన్నాయి. ఇతర నియోజకవర్గాలకు చెంది గూడెం నియోజకవర్గంలో ఉన్నవారి పోస్టల్ బ్యాలెట్లు కలిపి 1934 మంది పోస్టల్ బ్యాలెట్‌లు ఉన్నాయి. పట్టణంలోని కోడే వెంకట్రావు మునిసిపల్ ఉన్నత పాఠశాలలో ఐదు బూత్‌లు ఏర్పాటు చేశారు. బుధవారం వరకు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగనుంది.

ఐదుగురు వలంటీర్ల రాజీనామా

నరసాపురం రూరల్: మండలంలోని యర్రంశెట్టివారిపాలెం, పెదమైనవానిలంక గ్రామాలకు చెందిన ఐదుగురు వలంటీర్లు సోమవారం వ్యక్తిగత కారణాలతో రాజీనామాలు చేసినట్లు ఎంపీడీఓ రమణరావు తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు రాజీనామా ప్రతులను అందజేశారు.

మేం నమ్ముతాం.. నిన్నే జగన్

- ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు అందించారు
- వైద్యసేవలు సైతం చేరువ చేశారు
- మెట్ట ప్రాంతంలోనూ పంటలు బాగా పండుతున్నాయి
- ఇంత మేలు చేసిన జగన్‌ను ఎలా మరిచిపోతాం?
- 'సాక్షి' రోడ్ షోలో ఉమ్మడి పశ్చిమగోదావరి వాసుల అంతరంగం

ఒకప్పుడు రేషన్ కార్డు కావాలన్నా.. పింఛన్ పొందాలన్నా.. ధ్రువీకరణ పత్రాలు అవసరమైనా.. సొంతింటి కల నెరవేరాలన్నా.. ఎక్కే మెట్టు దిగే మెట్టు అనేట్టు ఉండేది. టీడీపీ నేతల కాళ్లకు మొక్కుతూ.. వారి చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. ఆఖరికి చోటా మోటా నేతలు సైతం హుకుం ప్రదర్శించేవారు. జగనన్న పాలన వచ్చాక ఈ కష్టాలన్నీ ఒక్కసారిగా దూదిపింజల్లా తేలిపోయాయి. ఇంటింటికీ వలంటీర్ వచ్చి అర్హతలున్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేశారు. డాక్టర్ సైతం ఇంటికే వచ్చి వైద్యం అందిస్తుండటం విశేషం. ఇలాంటి పాలన ఇంతకుముందు ఎన్నడూ చూడలేదని, జగనన్న పాలనే మళ్లీ రావాలని ప్రజలు ఘంటాపథంగా చెబుతున్నారు. చెప్పినవన్నీ చేశాడు.. ఇలాంటి సంక్షేమ పాలనకే మళ్లీ పట్టం కడతామంటూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా 'సాక్షి రోడ్ షో'లో ఓటర్లు తమ మనోగతాన్ని పంచుకున్నారు. ఏలూరు నగరంలో ప్రారంభమై దెందులూరు, గోపాలపురం నియోజకవర్గంలోని ద్వారకాతిరుమల, ఉంగుటూరు, తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల్లో ఓటర్లు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఆ వివరాలివీ..

– సాక్షి ప్రతినిధి, ఏలూరు


శ్రీరామవరంలోని రైతుభరోసా కేంద్రం

చంద్రబాబు ఎన్నెన్నో చెబుతాడు..



ఉదయం 8.10 గంటలకు దెందులూరులోని ప్రధాన సెంటరుకు చేరుకున్నాం. అక్కడ హోటల్‌లో కట్టా వెంకట సుబ్బారావు, ఎస్.ఆదినారాయణతో మాట కలిపాం... వారిద్దరూ సీనియర్ సిటిజన్లే. సుబ్బారావు జగన్‌మోహన్‌రెడ్డి గురించి ఉద్వేగంగా మాట్లాడారు. నా మనవరాలికి అమ్మ ఒడి, నా భార్యకు డ్వాక్రా రుణ మాఫీ వచ్చింది. మా లాంటి వాళ్లకే కాదు కులం, పార్టీ చూడకుండా అందరికీ మా ఊళ్లో మేలు జరిగింది. చంద్రబాబు ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఎన్నెన్నో మాటలు చెబుతాడు.. ముఖ్యమంత్రి అయ్యాక అభివృద్ధి అంటూ బిల్డప్ ఇస్తాడు.. కానీ పనులేమీ జరగవు. సంక్షేమ పథకాలు కూడా ఎంపిక చేసిన వారికే ఇస్తారు. జగన్ బాబు.. అలాంటివేమీ చూడడు. మా దగ్గర రోడ్లు బాగుపడ్డాయి. సచివాలయాలు కట్టారు. ఇంటింటికీ పథకాలు వచ్చాయి.

ఇంతకంటే ఎవరు చేస్తారు..

దెందులూరుకు చెందిన వెంకటేశ్వరరావు

ఉదయం 9.10 గంటలకు 8 కిలోమీటర్ల దూరంలోని శ్రీరామవరం చేరుకున్నాం. సాధారణంగా ఐ లవ్ ఏలూరు, ఐ లవ్ విజయవాడ అంటూ మున్సిపల్ కార్పొరేషన్‌లోనే వెల్‌కం బోర్డులుంటాయి. శ్రీరామవరం గ్రామంలో సైతం 'ఐ లవ్ శ్రీరామవరం' అంటూ శాశ్వత చిహ్నం ఏర్పాటు చేయడం విశేషం. దాని వెనుక వైపు పూర్తి జలకళతో గ్రామ చెరువు, దానికి ఎదురుగా అధునాతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం ఉంది. అక్కడి నుంచి గ్రామ ప్రధాన సెంటరుకు చేరుకుని అక్కడ వెంకటేశ్వరరావుతో మాట్లాడగా వ్యవసాయం బాగుంది. ధాన్యం కొనుగోళ్లతో మేలు జరిగింది. గతంలో పంట ముందు అమ్మితే తక్కువ డబ్బులు, చివరిగా అమ్మితే ఎక్కువ డబ్బులు వచ్చేవి. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం.. మా బ్యాంకు ఖాతాల్లోనే డబ్బులు పడుతుండటంతో ఎప్పుడైనా ఒకే రేటు వస్తోంది. దీంతో అందరికీ మంచి జరుగుతోంది. మొదటి ఏడాది చిన్న చిన్న సమస్యలున్నా.. ఆ తరువాత నుంచి బాగా జరిగింది. పంట సాగు చేసి రేటు వస్తుందో రాదోనని భయపడే స్థాయి నుంచి ఎంత డబ్బు వస్తుందో కచ్చితంగా అంచనా వేసే స్థాయికి వచ్చాం. రైతులకు ఇంతకంటే ఎవరు బాగా చేస్తారు?


అందంగా ఏర్పాటు చేసిన శ్రీరామవరం స్వాగత బోర్డు

అన్నీ చేస్తున్న జగన్‌ను ఎవరూ మరిచిపోరు

భీమడోలుకు చెందిన నిమ్మగడ్డ లక్ష్మీనారాయణ



ఉదయం 11 గంటలకు ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండల కేంద్రానికి చేరుకున్నాం. సంత మార్కెట్ సెంటరులో నిమ్మగడ్డ లక్ష్మీనారాయణ అనే చిరు సీజనల్ వ్యాపారి మాట్లాడుతూ.. మాకు కాపు నేస్తం, నా భార్యకు డ్వాక్రా రుణమాఫీ, ఇంటి స్థలం ఇలా అన్ని పథకాలూ వచ్చాయి. మా వలంటీర్ ఏ పథకానికి అర్హులమో చెప్పిమరీ అన్నింటికీ దరఖాస్తులు చేయించి మాకు పథకాలు అందించింది. నా భార్య చిన్నపాటి రుణంతో హోటల్ నడుపుకుంటోంది. నేను ఎండాకాలంలో సోడా బండి, వర్షాకాలంలో విత్తనాల వ్యాపారం, మిగిలిన సమయంలో కూలి పని, కొట్టాల్లో పనులు చేసుకుంటూ హాయిగా జీవిస్తున్నాం. పిల్లల పెళ్లిళ్లు అయ్యాయి. వారికి కూడా పథకాలు అందుతున్నాయి. కులం చూడకుండా అన్నీ చేస్తున్న జగన్‌ను మేమే కాదు, ఎవరూ మరిచిపోరు.

మెట్ట భూములకు రేటు పెరిగింది

అక్కడి నుంచి వెలమపేటకు చెందిన ఓ డాక్యుమెంట్ రైటర్ గతానికి, ఇప్పటికి తేడా చెప్పి.. ఇవి నేను చెబుతున్నది కాదు, మా దగ్గరకు రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే రైతులే మాతో చెప్పిన మాట అని చెప్పారు. ద్వారకాతిరుమల మండలం భీమడోలులో కొంత భాగం మెట్ట ప్రాంతం. 2019కి ముందు ఎకరం రూ.25 లక్షల నుంచి రూ.28 లక్షల చొప్పున పామాయిల్ తోటల ధరలు ఉండేవి. రెండు, మూడేళ్లుగా పామాయిల్‌కు మంచి ధర రావడం, ప్రభుత్వమే బోర్లు వేయించడం, సబ్సిడీలు ఇవ్వడం, ఇతర పథకాలు ఇస్తుండటం, పోలవరం కాల్వ నీరు, భూగర్భ జలాలు బాగుండటంతో ఎకరం ఇప్పుడు రూ.45 లక్షల నుంచి రూ.48 లక్షలకు చేరింది. ఎక్కువగా రిజిస్ట్రేషన్ కోసం వస్తున్న రైతులు మెట్ట ప్రాంతం వారే రేట్లు బాగా పెరిగాయని చెబుతున్నారు. మెట్ట భూములకు ఐదేళ్ల కాలంలో నూరు శాతం రేటు పెరిగిందంటే రైతులంతా ఎంత సంతోషంగా ఉంటారో అర్థం చేసుకోవచ్చు.

స్కూళ్లు బాగుచేశారు

అక్కడి నుంచి కురెళ్లగూడెం, కైకరం మీదుగా నారాయణపురం చేరుకుని అక్కడ రైతులతో మాట్లాడగా.. ధాన్యం మద్దతు ధర బాగుంది. రేటు సమస్యే లేదు. దళారీల గోల లేకపోవడంతో మిగిలే సొమ్ము అంతా మాకే దక్కుతుంది.. అని చెప్పారు. అక్కడి నుంచి 16 కిలోమీటర్ల మేర ప్రయాణించి మధ్యాహ్నం 1.30 గంటలకు తాడేపల్లిగూడెం చేరుకున్నాం. అక్కడ నుంచి యాగర్లపల్లిలో పెద్దిరాజు, రాముతో మాట కలిపాం. ఆయన చెప్పింది ఇదీ.. మా ఊళ్లో స్కూళ్లు బాగున్నాయి.. అంగన్‌వాడీల్లో కూడా మంచి ఆహారం పెడుతూ చదువుకు జగన్ బాగా ప్రాధాన్యత ఇస్తున్నారు. గవర్నమెంట్ స్కూళ్లు కూడా అందంగా తయారుకావడంతో పిల్లలందరూ స్కూళ్లకు ఆసక్తిగా వెళ్తున్నారు. మా కుటుంబంలో వ్యక్తిగతంగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి.

లంచం ఊసే లేదు

అక్కడ నుంచి తాలూకాఫీసు సెంటరులో పాన్ షాప్ యజమాని రాముతో మాట్లాడగా.. ఇంజనీరింగ్ చదువుతున్న కూతురికి విద్యాదీవెనతో పాటు పెద్ద కుమార్తెకు కళ్యాణమస్తు పథకంతో పాటు మా ఇంట్లో ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి. ఎక్కడా రూపాయి లంచం లేకుండా బ్యాంకు ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయని చెప్పారు.

దాచుకున్న సొమ్ముతో పాడిగేదెలు కొన్నాం

అక్కడ నుంచి అలంపురం, దువ్వ మీదుగా తణుకుకు మధ్యాహ్నం 2.45 గంటలకు చేరుకుని నరేంద్ర సెంటర్, ఉండ్రాజవరం సెంటర్, హౌసింగ్ బోర్డుల్లో వృద్ధులు, మహిళలతో మాటమంతీ కలిపాం. పద్మావతి అనే మహిళ మాట్లాడుతూ మా కుటుంబంలో, పెళ్లి అయిన మా పిల్లలకు పథకాలు బాగా వచ్చాయి. ఎక్కడా రూపాయి అడగకుండా నేరుగా బ్యాంకుల్లో వేస్తున్నారు. దాచుకున్న సొమ్ముతో రెండు పశువులు కొని పాడి చేస్తున్నాం. మా ఇంటాయనతో పాటు నాకు కూడా ఆదాయం వస్తోంది అంటూ సంతోషంగా చెప్పింది.

పెత్తందార్ల పోకడకు స్వస్తి పలికా



సాక్షితో.. రాష్ట్ర మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



తణుకులో పెత్తందార్లు పేదలను పురుగుల మాదిరిగా చూసే దుస్థితి ఉండేది. నేను ఎమ్మెల్యేగా గెలిచి టీడీపీ పెత్తందార్లను ఢీకొట్టాను. నియోజకవర్గంలో అన్ని వర్గాల వారిని సమానంగా ఆదరించి పెత్తందారీ పోకడలకు స్వస్తి చెప్పాను. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలు తీర్చడమే కాకుండా.. ఇంటి గుమ్మంలోకి వచ్చినవారి పనులు చేసి వారి అభిమానానికి పాత్రుడనయ్యాను. మనం చేసిన మంచే మనకు తిరిగి వస్తుందని అంటున్నారు మంత్రి కారుమూరి నాగేశ్వరరావు. తణుకులో మళ్లీ గెలుపు తనదే అని ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది. సాక్షితో కారుమూరి ముచ్చటించిన సంగతులివి.

- తణుకు అర్బన్

ప్రశ్న: రైతు కుటుంబం నుంచి రాజకీయాల్లోకి ఎలా వచ్చారు ?

మంత్రి కారుమూరి : వ్యవసాయ కుటుంబంలో పుట్టిన నేను చిన్నతనం నుంచి చదువుతోపాటు వ్యవసాయపనులు కూడా చేసేవాడిని. ఆ తరువాత వ్యాపారంలో ఎదిగిన నేను.. నాకు ఇష్టం లేనప్పటికీ మంత్రి కనుమూరి బాపిరాజు నేతృత్వంలో రాజకీయ ప్రవేశం చేశాను. మహానేత వైఎస్సార్ కొలువులో ఎమ్మెల్యేగాను, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొలువులో మంత్రిగా పనిచేసే అవకాశం దక్కింది.

సాక్షి : తణుకులో టీడీపీ జమీందారీ వ్యవస్థను ఎలా ఎదుర్కొన్నారు ?

మంత్రి కారుమూరి : నాకు కులం, మతం తేడా లేదు. అందరినీ సమానంగా చూసే మనస్తత్వం నాది. టీడీపీ పాలనలో తణుకులో పేదవర్గాలు ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితిని చూశాను. సామాన్యుడు వెళ్లి ఒక ఎమ్మెల్యేని కలవాలంటే ఇంత ఇబ్బంది ఉంటుందా అనిపించే అంశం నన్ను కలచివేసింది. ఎమ్మెల్యే అంటే ప్రజలతో సమానంగా ఉండేలా పాలన ఇవ్వాలనే దృఢ నిశ్చయంతో పెత్తందార్లను ఢీకొట్టి గెలిచాను.

సాక్షి : శాంతి భద్రతలను అదుపులో పెట్టగలిగారా?

మంత్రి కారుమూరి : ఎమ్మెల్యేగా గెలవగానే పేకాట క్లబ్బులు, సెటిల్‌మెంట్ దందాలు, రౌడీయిజం, అరాచకశక్తులను అణిచివేశాను. తణుకులో గత టీడీపీ హయాంలో కంటే ఈ ఐదేళ్లలో క్రైం రేటు బాగా తగ్గింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోలీసు వ్యవస్థను పటిష్ఠం చేయడంతోపాటు దిశ పోలీస్ స్టేషన్లు ఏర్పాటుచేయడమే కాకుండా దిశ యాప్ ద్వారా మహిళల రక్షణకు ప్రత్యేక కార్యాచరణ చేశారు.

సాక్షి : కోవిడ్ సమయంలో మీరు చేసిన మేలు ?

మంత్రి కారుమూరి : కోవిడ్ మహమ్మారి చాలా కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. కోవిడ్ నియంత్రణకు వలంటీరు వ్యవస్థ ద్వారా దూర ప్రాంతాల నుంచి వచ్చేవారి సమాచారం సేకరించి కట్టుదిట్టం చేశాం. కోవిడ్ బారినపడి తీవ్ర ఇబ్బందులు పడ్డ వారికి ఆస్పత్రి బెడ్‌లు సమకూర్చడమే కాకుండా ఆక్సిజన్ సరఫరా కూడా 24 గంటలు చేయించాం. అంతేకాకుండా తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రెండు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటుచేశాం.

సాక్షి : కారుమూరి అన్న మనసు వెన్న అని సీఎం జగన్ అన్నారు.. మీకెలా అనిపించింది?

మంత్రి కారుమూరి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్న మాటలు నాకు చాలా సంతోషాన్నిచ్చాయి. నిజంగా ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నారంటే ఏదైనా సాయం చేయాలనుకునే వ్యక్తిత్వం నాది. శత్రువుకు కూడా మంచి చేసే స్వభావం నాకు ఆ భగవంతుడు ఇచ్చాడు.

సాక్షి : ఎమ్మెల్యేగా, మంత్రిగా తణుకు నియోజకవర్గానికి మీరు చేసిన మంచి ఏమిటి ?

మంత్రి కారుమూరి : రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసి మంత్రిగా ఉన్న నేను ఈ ఐదేళ్ల కాలంలో తణుకు నియోజకవర్గానికి రూ.3,300 కోట్ల సంక్షేమం, అభివృద్ధి చేయగలిగానంటే చాలా గర్వంగా ఉంది. పేదలందరికీ సొంతిళ్లు అందించాలనేది నా తపన. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో జగనన్న కాలనీల పేరుతో 19 వేలకు పైగా ఇళ్లు కట్టించడం చాలా ఆనందంగా ఉంది.

సాక్షి : ప్రజల జీవన ప్రమాణాలు వైఎస్సార్ సీపీ పాలనలో ఎలా మెరుగుపడ్డాయి?

మంత్రి కారుమూరి : సంక్షేమ పథకాలు పేదవర్గాల జీవన విధానాన్ని మార్చాయి. ముఖ్యంగా నవరత్నాల రూపంలో అందిన లబ్ధి కారణంగా చంద్రబాబు సమయంలో 12 శాతం ఉన్న పేదరికం ఇప్పుడు 6 శాతానికి తగ్గింది. కొన్ని పథకాల ద్వారా వచ్చే లబ్ధితో మహిళలు చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా బలపడ్డారు.

సాక్షి : తణుకు అభివృద్ధిని ప్రతిపక్ష నేత అడ్డుకున్నారా?

మంత్రి కారుమూరి : తణుకు నియోజకవర్గ ప్రజానీకానికి మంచి చేసే ప్రతి పనికి మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అడ్డుపడ్డాడు. అయినప్పటికీ మొండిగా ప్రజలకు చేయాల్సిన మంచి చేయగలిగాను. వేల్పూరులో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను న్యాయస్థానాన్ని ఆశ్రయించి అడ్డుకున్నారు. తాజాగా రూ.6 కోట్ల నిధులతో 30 బెడ్‌ల ప్రభుత్వ ఆస్పత్రి భవన నిర్మాణాన్ని తన అనుచరులతో న్యాయస్థానంలో పిటిషన్ వేసి అడ్డుకున్నారు. దుకాణాల నిర్మాణం కోసం మేము గతంలో శంకుస్థాపన చేశామంటూ ఆస్పత్రి భవన నిర్మాణాన్ని అడ్డుకున్న కుట్ర రాజకీయం ఆరిమిల్లిది.

సాక్షి: ఇంటికి వచ్చినవారిని భోజనం చేయకుండా వెళ్లనీయరట..?

మంత్రి కారుమూరి : మా తల్లి సూర్యకాంతం ఇంటికి వచ్చిన ఆప్తులకు అప్పటికప్పుడు వంట చేసి పెట్టే గుణం. మా తల్లి స్ఫూర్తితో నాకు మొదటినుంచి ఇంటికి వచ్చినవారికి కడుపునిండా భోజనం పెట్టి పంపించడం అలవాటుగా మారింది.

సాక్షి: ప్రజలకు ఏం చెప్పాలనుకుంటున్నారు?

మంత్రి కారుమూరి : తణుకు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నా శాయశక్తులా కృషి చేశా. అందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాను. కారుమూరి సేవా సమితి ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వర్తించాను. ప్రజలు తమ మద్దతు తెలియజేసి మరోసారి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరుతున్నాను.

కరెంట్ కష్టాలకు చెక్

- జిల్లాలో రూ.111.71 కోట్లతో 3 నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణం
- రూ.200.30 కోట్లతో మరో రెండు సబ్‌స్టేషన్ల నిర్మాణానికి శ్రీకారం
- 18 మండలాల్లో తీరనున్న విద్యుత్ సమస్యలు


టి.నరసాపురం మండలం ఏపిగుంటలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో విద్యుత్ వినియోగదారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలన వరంగా మారింది. ఇప్పటికే రైతులకు వ్యవసాయం నిమిత్తం 9 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంది. ఈ మేరకు గడిచిన ఐదేళ్లలో రైతులకు 5658.37 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సరఫరా చేసింది. దీని కోసం రూ.354.47 కోట్లు వెచ్చించింది. అలాగే పేదల కోసం జగనన్న ఇచ్చిన ఇళ్లకు 300 కాలనీల్లో విద్యుత్ సరఫరా కోసం రూ.18.60 కోట్ల వ్యయంతో 8 సబ్‌స్టేషన్లను నిర్మించింది. దీనికి అదనంగా నూతనంగా 3 సబ్‌స్టేషన్ల నిర్మాణం పూర్తి చేసి గత నవంబర్‌లో ప్రజలకు అంకితం చేయగా మరో 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. దీంతో 18 మండలాల్లోని ప్రజల విద్యుత్ కష్టాలు తీరనున్నాయి.

జిల్లాలో కొత్తగా 3 సబ్‌స్టేషన్ల నిర్మాణం

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో విద్యుత్ సరఫరాలో నెలకొన్న పరిస్థితులను మెరుగుపరచడానికి మొత్తం 5 సబ్‌స్టేషన్లు మంజూరు చేశారు. వీటిలో టి.నరసాపురం మండలం ఏపిగుంట గ్రామంలో 132/33 కిలోవాట్ల సామర్థ్యంతో రూ.60.20 కోట్ల నిధులతో సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి చేశారు. అలాగే ఉంగుటూరు మండలం నారాయణపురం (నల్లమాడు) గ్రామంలో 132/33 కిలోవాట్ల సామర్థ్యంతో రూ.22.62 కోట్ల నిధులతో, జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమలలో 132/33 కిలోవాట్ల సామర్థ్యంతో రూ.28.89 కోట్ల నిధులతో మరో విద్యుత్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేశారు. మొత్తం రూ.111.71 కోట్లతో నిర్మించిన ఈ మూడు సబ్‌స్టేషన్లను ముఖ్యమంత్రి జగన్ వర్చువల్‌గా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. కాగా గణపవరం మండలంలో సరిపల్లి (కొత్తపల్లి) గ్రామంలో రూ.60.64 కోట్ల వ్యయంతో 132/33 కేవీ సబ్‌స్టేషన్, పెదవేగి మండలం కొప్పాక గ్రామంలో భారీ స్థాయిలో 220/133/33 కేవీ సామర్థ్యంతో రూ.139.66 కోట్ల వ్యయంతో విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు.


నారాయణపురం (నల్లమాడు)లో విద్యుత్ సేవలు అందిస్తున్న సబ్‌స్టేషన్

లో ఓల్టేజ్ సమస్యకు పరిష్కారంగా..

జిల్లాలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని దశాబ్దాలుగా లో ఓల్టేజ్ విద్యుత్ సరఫరాతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కారణంగా వారి గృహాల్లోని టీవీలు, ఫ్రిజ్‌లు, ట్యూబ్‌లైట్లు ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు తరచూ ఓల్టేజ్ హెచ్చుతగ్గులతో కాలిపోయి తీవ్రంగా నష్టపోయేవారు. ఇకపై వారికి లోఓల్టేజ్ కష్టాలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడానికి, నిరంతరాయ విద్యుత్‌ను సరఫరా చేయడాని నూతనంగా నిర్మించిన, నిర్మిస్తున్న ఈ సబ్‌స్టేషన్లు సేవలు అందించనున్నాయి. ఈ సబ్‌స్టేషన్ల ద్వారా 18 మండలాల్లో సుమారు 11 లక్షల మంది కరెంట్ కష్టాలకు చెక్ పడనుంది.


ద్వారకాతిరుమలలో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్ కంట్రోల్ రూమ్ భవనం

బీసీల సంక్షేమం.. వైఎస్సార్ సీపీ లక్ష్యం

రాజ్యసభ సభ్యుడు పిల్లి బోస్


జయహో బీసీ సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్

వీరవాసరం: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే పార్టీ ఒక్క వైఎస్సార్ సీపీ మాత్రమేనని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. మండలంలోని నవుడూరు జంక్షన్‌లో డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి అధ్యక్షతన సోమవారం రాత్రి నిర్వహించిన జయహో బీసీ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను తూచ తప్పకుండా అమలు చేసిన నేత సీఎం జగన్ ఒక్కరే అన్నారు. గోదావరి జిల్లాల్లో అత్యధికంగా ఉన్న శెట్టి బలిజ, కాపు కులస్తులు ఏకమై సీఎం జగన్‌కు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు.

బీసీ ద్రోహి చంద్రబాబు

ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రాష్ట్రంలో రెండు చక్రాల్లా ముందుకు సాగుతున్నాయన్నారు. చంద్రబాబు నాయుడు బీసీ ద్రోహి అని అన్నారు. చంద్రబాబు బీసీలతో పాటు ఎస్సీలను కూడా అవమాన పరిచి మళ్లీ బీసీలు, ఎస్సీల ఓట్లు అడగడానికి అమలు సాధ్యం కాని హామీలతో వస్తున్నాడు నమ్మకండన్నారు. బీసీ వర్గాలకు చెందిన నాయీ బ్రాహ్మణులు, మత్స్యకారులను తోకల కత్తిరిస్తామని హెచ్చరించి తీవ్ర అవమాన పరిచాడని మండిపడ్డారు. ఎస్సీల విషయంలో మరింత దుర్మార్గంగా వ్యవహరించారన్నారు.

జగన్‌కు అండగా నిలవాలి : రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ సీఎం జగన్‌కు బడుగు, బలహీన వర్గాలు అండగా నిలవాలని లేకుంటే పేదలకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న జగన్‌కు అందరూ అండగా నిలవాలన్నారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వాతంత్ర్య చరిత్రలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రత్యేక స్థానం కల్పించిన సీఎం జగన్‌ని జీవితంలో ఎప్పుడూ మరవరాదన్నారు. నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గూడూరి ఉమా బాల, భీమవరం ఎమ్మెల్యే అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సుమారు 20 వేల మంది బీసీ సంఘీయులు, నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. బీసీ వర్గీయులంతా రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, సంచార జాతుల చైర్మన్ పెండ్ర వీరన్న, జెడ్పీటీసీ కాండ్రేకుల నరసింహారావు, జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొలగాని సత్యనారాయణ, కామన నాగేశ్వరరావు, కోడె యుగంధర్, గూడూరి ఓంకారం, కడలి ధర్మారావు, తిరుమాని ఏడుకొండలు, కోటిపల్లి బాబు, వీరవల్లి శ్రీనివాస్, కోడె శ్రీనివాస్, మానుకొండ ప్రదీప్‌కుమార్, వీరవల్లి రాధాకృష్ణ, పిల్లి వీరేశ్వరరావు, పిల్లి నరసింహమూర్తి, మోటుపల్లి గంగాధరరావు, బీసీ సంఘాల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.